

4

## మాట ఇచ్చాం..
## పనులు చేస్తాం..

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -313 ఆదివారం15 మార్చి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ప్రజల సొమ్ము దోచుకుంటామంటే
# ఊరుకోం..

**డీపీఆర్ లేకుండా ప్రజల ఇండ్లకు మార్కింగ్ ఎట్లా ఇస్తారు**

**బఫర్ జోన్ పేరుతో పేదలను తరిమికొడుతున్నారు**

**సీఎం రేవంత్‌రెడ్డి మాటల విలువ జీరో**

**కాంగ్రెస్‌కు కూల్చడం తప్పా నిర్మాణం తెలియదు**

**మూసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కేటీఆర్**




రంగారెడ్డి **మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** మూసీ సుందరీకరణకు, అభివృద్ధికి తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళికలకు వ్యతిరేకమని, కచ్చితంగా అవినీతిని అడ్డుకుంటామని తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రాంతంలో 'మూసీ పునరుజ్జీవం-పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' అనే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేందర్‌నగర్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడారు.. పేదల భూముల విలువ ' జీరో ' అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు విలువ లేదని అన్నారు. పేదల భూముల విలువ రూ. లక్షా 50 వేల కోట్లని, ఆ విలువైన భూములపై కన్నేసిన ముఖ్యమంత్రి .. మూసీ ప్రణాళికను తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

# గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**తెలంగాణలో గ్యాస్ కొరత లేదు -కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు**

**సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం -ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్**

**ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన**



**హైదరాబాద్, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):**తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో.



## భట్టి నివాసంలో ఏపీ సీఎం చంద్రబాబు...

**భట్టి కుమారుడు, కోడలిని కలిసి ఆశీర్వదించిన చంద్రబాబు**

**రాజకీయాలకు అతీతంగా సాగిన ఆత్మీయ పలకరింపు**

**వివాహానికి హాజరుకాలేకపోవడంతో ఇప్పుడు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం**

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

**గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్**

**దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి**

**అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**



**గౌహతి,మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు

మిగతా 2లో.

## తమిళ కవి వైరముత్తుకు జ్ఞానపీఠం

**అభినందనలు తెలిపిన స్టాలిన్, , కమల్ హాసన్**



**చెన్నై, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ్ పురస్కారానికి 2025వ ఏడాదికిగాను తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు పేరును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ తదితరులు

మిగతా 2లో.

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**

**కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు

మిగతా 2లో.

# ఆరని యుద్ధ జ్వాలలు

## ఖర్గ్ దీవిపై అమెరికా దాడి

**ఐదు రీఫ్యూయలింగ్ విమానాలను ధ్వంసం చేసిన ఇరాన్**

**సౌదీపై కొనసాగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులు**

**షరతులకు ఓకే అంటేనే యుద్ధాన్ని ముగిస్తాం : ఇరాన్ రాయబారి**

**హోర్ముజ్‌ను దాటిన రెండు భారత ఎల్పీజీ ట్యాంకర్లు**

**మొజ్తాబాను పట్టిస్తే పది మిలియన్ డాలర్లు : అమెరికా ఆఫర్**

అమెరికా- ఇజ్రాయిల్ సేనలు సైనిక చర్యలు ప్రారంభించిన తర్వాత ఇవే అత్యంత శక్తివంతమైన బాంబు దాడులని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ ఇరాన్‌లోని సుమారు ఐదు వేల లక్ష్యాలపై దాడులు జరిగినప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఖర్గ్ దీవి వైపు చూడలేదు. ప్రస్తుతానికి దీవిలోని చమురు మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదని ట్రంప్ చెప్పారు. అయితే హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల ప్రయాణానికి ఇరాన్ కానీ, వేరెవరైనా కానీ ఆటంకం కలిగిస్తే తాను కూడా తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకుంటానని హెచ్చరించారు.

మిగతా 2లో.



## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్‌కు స్వేచ్ఛ

నిర్బంధాన్ని రద్దు చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు



2లో.

# ప్రజల కోసమే.. ఆశీర్వాద యాత్ర



2లో.

# ప్రపంచ గమనాన్ని మార్చిన మహా తాత్వికుడు మార్క్స్

## పెట్టుబడిదారీ వ్యవస్థకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం -సిపిఐ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్



**హనుమకొండ/గుండ్లసింగారం, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** శ్రమ విలువను ప్రపంచానికి తెలియజేసి పెట్టుబడిదారీ శ్రమదోపిడీ వ్యవస్థ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసిన మహా తాత్వికుడు కారల్ మార్క్స్ అని సిపిఐ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్ పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు మార్క్సిజమే శాశ్వత ప్రత్యామ్నాయమని ఆయన అన్నారు. శనివారం గుండ్లసింగారం సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 143వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ కలిసి మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ 1818 మే 5న జర్మనీలో జన్మించిన మార్క్స్ 1883 మార్చి 14న లండన్‌లో మరణించే వరకు అనేక కష్టాలను ఎదుర్కొంటూ ప్రపంచ శ్రామిక వర్గానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. ఆయన రచించిన "పెట్టుబడి" గ్రంథం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై విప్లవాత్మక ప్రభావం చూపిందని తెలిపారు. వేతన బానిసత్వం వెనుక ఉన్న దోపిడీ తత్వాన్ని ప్రపంచానికి తెలియజేసి శ్రామిక వర్గ విముక్తికి మార్గం చూపిన మహనీయుడు మార్క్స్ అని కొనియాడారు. సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించి సామాజిక అంతర్గత వైరుధ్యాలను వెలికి తీసిన మహా దార్శనికుడు మార్క్స్ అని అన్నారు. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదంతో ప్రపంచ శ్రామిక వర్గాన్ని చైతన్యపరిచిన విప్లవ జ్యోతి ఆయనదేనని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, నిరుద్యోగ నిర్మూలనకు మార్క్సిజమే మార్గమని తెలిపారు. దోపిడీ రహిత సమాజ నిర్మాణమే కారల్ మార్క్స్ ఆశయమని, ఆ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, పూజారి నరేందర్, తోట రామారావు, ఐదులపురం ప్రదీప్, ఎస్కే ఇమామ్, ముప్పిడి రజిత, ఐదులపురం గాయత్రి, గాండ్ల కవిత, సాలేంద్ర భాగ్యలక్ష్మి, శ్యామల రాణి, యు.రమ్య, బి. సుమలత, బి. రమా, ఎం. శిరీష, ఎం. కవిత, వి. సుమలత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# దళితుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలి

## మార్చి 20న హనుమకొండలో జిల్లా రెండవ మహాసభ





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** దళితుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. హనుమకొండలో మార్చి 20న నిర్వహించనున్న జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మహాసభలను పురస్కరించుకొని ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, జిల్లా కార్యదర్శి రొంటాల దేవా మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు కల్పించాల్సిన రిజర్వేషన్లను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ముఖ్యంగా ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించాల్సిన 20 శాతం నిధులను ప్రభుత్వాలు కేటాయించడం లేదని ఆరోపించారు. కేటాయించిన కొద్దిపాటి నిధులను కూడా దళితుల అభివృద్ధికి వినియోగించకుండా ఇతర పథకాలకే మళ్లిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు 76 సంవత్సరాలు గడిచినా దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదని అన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టలేకపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీస్ స్టేషన్లలో బెయిల్ ఇవ్వకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటేనే దళితులపై దాడులు తగ్గుతాయని డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ విషయంలో కేంద్ర ప్రభుత్వ పనితీరు సంతృప్తికరంగా లేదని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా మేనిఫెస్టోలో పేర్కొన్న అంబేద్కర్ హస్తం కింద దళితులకు ఇవ్వాల్సిన రూ.12 లక్షల ఆర్థిక సహాయం ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇళ్లులేని పేదల్లో దళితులే దాదాపు 80 శాతం ఉన్నారని, కాబట్టి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత దళితులకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 20న హనుమకొండలోని బాలసముద్రం ప్రాంతంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగే జిల్లా రెండవ మహాసభకు మాజీ శాసనసభ్యుడు పోతరాజు సారయ్య, సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేస్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సమితి జిల్లా నిర్మాణ బాధ్యతలు కొట్టపాక రవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ధర్మసాగర్ మండల కార్యదర్శి రాజారపు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కొట్టె వెంకటేష్, గ్రామ కార్యదర్శి చిలుక బాబు, సిపిఐ సీనియర్ నాయకులు దోకి రాజయ్య, వల్లపు సారయ్య, వల్లపు వెంకన్న, రాస మల్లకుమార్, బొడిగె కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విద్యుత్ లైన్ ఆటంకం

## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే స్పందించాలని బాధితురాలి విజ్ఞప్తి





**తల్లాడ/మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని శిరీషకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇంటి గోడల నిర్మాణం పూర్తిచేసుకున్న ఆమె, స్లాబ్ వేయడానికి సిద్ధమవుతున్న సమయంలో ఇంటి పైగా వెళ్లే విద్యుత్ లైన్ ఆటంకంగా మారింది. ఇంటి పైభాగంలో ఉన్న విద్యుత్ లైన్ కారణంగా సెంట్రింగ్ పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇంటి నిర్మాణ పనులు నిలిచిపోయాయని, సమయానికి ఇల్లు పూర్తి చేయకపోతే బిల్లు నిలిచిపోతుందనే భయంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి వినతి పత్రాలు కూడా సమర్పించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు వచ్చి పరిశీలించలేదని శిరీష వాపోయారు.

ఈ సమస్యపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పందించి తమకు సహకరించాలని బాధితురాలు కోరుతున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇంటి స్లాబ్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్‌ను మార్చి నిర్మాణ పనులు కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి- ప్రజల భాగస్వామ్యం అవసరం

## ప్రజా పాలన కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**తల్లాడ/మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** సమాజంలో అధికంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని, దీనిని శాశ్వతంగా నిర్మూలించాలంటే ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. శనివారం తల్లాడ మండలంలోని మల్లవరం, పాత పినపాక గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచులు కటికి కిరణ్, గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాగం నీరజ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఉచిత ఆటో సేవ

## పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లి తిరిగి గ్రామాలకు చేర్చే ఏర్పాట్లు



**వైరా/ మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని సిరిపురం కేజీ గ్రామానికి చెందిన లతీఫ్ పదో తరగతి విద్యార్థులకు ఉచిత ఆటో సేవను అందిస్తున్నారు. గరికపాడు జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులను గరికపాడు నుంచి వైరాలోని పరీక్షా కేంద్రానికి ప్రతిరోజూ ఉచితంగా తీసుకెళ్లి, పరీక్షలు పూర్తైన అనంతరం తిరిగి వారి వారి గ్రామాలకు సురక్షితంగా చేర్చే ఏర్పాట్లు చేశారు. పరీక్షల మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఈ ఉచిత సేవ కొనసాగుతుందని లతీఫ్ తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా గరికపాడు జడ్పీఎస్ఎస్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి సేవ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు లతీఫ్ సేవలను అభినందించారు

# దుర్వాసనకు చెక్

## - పారిశుద్ధ్య పనులు ప్రారంభం

### కాలువల పూడికతీత మురుగు నీటి పారుదలకి పైపుల ఏర్పాటు




**తల్లాడ/మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** మేజర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలనప్రగతి పాలన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేశారు. గౌడ బజార్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువల్లో మట్టి పేరుకుపోవడంతో మురుగు నీరు నిల్వై దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఉప సర్పంచ్ కె. లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు కలిసి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. కేతినేని థియేటర్ ఎదురుగా జెసీబీ సహాయంతో సిమెంట్ పైపులను అమర్చి మురుగు నీరు సాఫీగా బయటకు వెళ్లేలా పనులు ప్రారంభించారు. నారాయణపురం ముస్లిం బజార్ ప్రాంతంలో మంచినీటి కొరత నెలకొనడంతో నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే నారాయణపురం పాత చర్చి వద్ద సైడ్ కాలువల పూడికతీత పనులను కూడా ప్రారంభించారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ద


# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల ప్రారంభం.

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం/మార్చి 14.(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపేట పంచాయతీ అభివృద్ధికీ సహకరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య కు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రం,సొసైటీ మాజీ డైరెక్టర్ సీతారాం రెడ్డి,వార్డు సభ్యులు రాంబాబు,చల్లా సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు రామ్మూర్తి,రవి,పుల్లయ్య, సంతోష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారానికి చెందిన గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మానం.



**బయ్యారం/,మార్చి 14.(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గౌడ ప్రజా ప్రతినిధులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బయ్యారం గౌడ సామాజిక వర్గానికి చెందిన మూడో వార్డు సభ్యులు వల్లల కల్పన గౌడ్,ఐదవ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా గౌడ్ లను ప్రముఖ హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ చేతుల మీదుగా శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కత్తి రమేష్ రాజా గౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులను సన్మానించడం ఆనందదాయకమని అన్నారు. గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ,సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. బండి దీపక్ గౌడ్,గునిగంటి కమలాకర్ గౌడ్,చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్,బాలాగని నవీన్ గౌడ్,బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్,కుర్ర శ్రీనివాస్,సాయి పాల్గొన్నారు.

# రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి.

## -వ్యవసాయ అధికారి కే.రాజు.



**బయ్యారం/మార్చి 14.(జర్నలిస్ట్ వార్త);**
బయ్యారం మండలంలోని రైతులు యాసంగి సీజన్‌లో పండించిన పంటల కొనుగోలు త్వరలో ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో వరి, మొక్కజొన్న,పప్పు దినుసులు సాగు చేసిన రైతులు తమ పంటల సాగు వివరాలను తప్పనిసరిగా పంట నమోదు పోర్టల్ లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.
పంటల సాగు వివరాలు నమోదు చేయని రైతుల ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడం సాధ్యం కాదన్నారు.కావున రైతులు కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందుగానే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు.మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వివరాలు.రెడ్యా బయ్యారం క్లస్టర్ 8977768200,ఫయాజ్ కంబాలపల్లి క్లస్టర్ 8977768201,నాగరాజు కొత్తపేట క్లస్టర్,8977768202,అఖిల్ కుమార్,రామచంద్రాపురం క్లస్టర్ 8977768204,తేజస్వి,వెంకటాపురం క్లస్టర్,8977768205 ఈ అధికారుల వద్ద రైతులు పంటల సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు తప్పనిసరిగా చెయ్యాలన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ట్రైని ఐపీఎస్ మనీషా నెహాతా

## .. ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు







**స్టేషన్ ఘన్పూర్/ మార్చి 14 (జర్నలిస్ట్ వార్త ) :**
స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాటు చేసిన నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను ట్రైనీ ఐపీఎస్ మనీషా నేహాత శనివారం రోజు ఆకస్మిక , తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి నిర్వహణ ఏర్పా ట్లను, విద్యార్థులు కనిపిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పద వ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవి ష్యత్తుకు ఎంతో కీలకమైనవని అన్నారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడి లేకుండా ప్రశాం త వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని సౌకర్యాలు కనిపించాలని సూచించారు. చిన్నూర్ మండలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో కూడా ప్రశాంతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ సిఐ జి వేణు, ఎస్ఐ వినయ్ కుమార్, రమేష్, రాజేష్, మనీషా, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు మంజూరు చెయ్యాలి.

## -బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి. రెపాకుల వెంకన్న(ఆర్ వి)



**బయ్యారం/మార్చి 14.(జర్నలిస్ట్ వార్త);**
తెలంగాణ రాష్ట్రంలో అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధాప్య,వితంతు,వికలాంగ,ఒంటరి మహిళల,గీత కార్మికులు కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు పెన్షన్స్ రాక ఎదురుచూస్తున్న పెద ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా అన్ని రకాల పింఛన్లు ఇప్పుడు ఇస్తున్న దానికంటే 2 వేలు పెంపుదల చేసి విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న (ఆర్వి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆర్ వి ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త పింఛన్లు మంజురి చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..

## గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా



**పాడేరు, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):**
తమది 'పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం' అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో 'మాట–మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు.
కానీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే మీ గడప వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా పాలనను ప్రక్షాళన చేశాం. మీరు కష్టాలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాకముందే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని భరోసా ఇచ్చారు.
గత ప్రభుత్వం నిధులు మళ్లించడం వల్లే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాం. గిరి శిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న డోలీ కష్టాలు ఇక కనిపించకూడదన్నదే మా లక్ష్యం" అని వివరించారు. కేవలం 40 గడపలున్న నందిగరువు గ్రామానికి రూ.2 కోట్లతో రోడ్డు నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని లక్షలాది మంది మధ్య కాకుండా, 70 ఏళ్ళుగా రోడ్డుకు నోచుకోని మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పవన్ అన్నారు. "ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా మేము ఎక్కడా వివక్ష చూపించం. మీరు ఓట్లు వేశారా లేదా అని చూడకుండా, మీరు బాగుండాలనే పనిచేస్తాం. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి ప్రాంతాలకు రావడానికి నాయకులు భయపడతారేమో కానీ, ప్రజల కోసం పనిచేసే నాకు ఎలాంటి భయాలు లేవు" అని స్పష్టం చేశారు.'మాట–మంతి'లో భాగంగా గ్రామస్థులు ప్రస్తావించిన పలు సమస్యలకు పవన్ కల్యాణ్ అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. ఓనూరు పాఠశాల మరమ్మతులు, కొత్తపాలం గ్రామానికి 1.6 కి.మీ. రోడ్డు మంజూరు, అసంపూర్తిగా ఉన్న పాఠశాల, అంగన్‌వాడీ భవనాల పూర్తికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# హనుమాన్ గుడి పునఃనిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





**స్టేషన్ ఘన్పూర్/మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలోని తాను జన్మించిన స్వగ్రామం ఉప్పుగల్ గ్రామంలో శ్రీ హనుమా న్ గుడి పునఃనిర్మాణ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై గుడి పునఃనిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు గుడి నిర్మాణానికి విరాళం అందిజెసి శ్రీ ఆంజనేయస్వామి ప్రజలు సుఖసంతోష లతో ఉండాలని, పాడీ పండలతో ఎదగాలని భగవం తుని కోరడం జరిగిందన్నారు. ప్రజలందరికీ సేవ చేస్తూ నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకొస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇల్లందుల సుదర్శన్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హనుమాన్ భక్తులు తదేదారులు పాల్గొన్నారు.

# గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు




**విజయవాడ, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు


## పెళ్లికి నిరాకరించిన యువతికి ఎయిడ్స్ ఇంజెక్షన్

## ఫిర్యాదుతో రంగంలోకి దిగి అరెస్ట్ చేసిన పోలీసులు

మేడ్చల్ **మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ప్రాంతంలో సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. తనను పెళ్లి చేసుకోవడం లేదనే కోపంతో ఓ యువకుడు, యువతికి ప్రాణాంతకమైన ఎయిడ్స్ సోకిన రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించాడు. సినిమా తరహాలో జరిగిన ఈ పైశాచిక ఘటన ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మనోహర్, బాధితురాలిని కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. మనోహర్‌కు ఎయిడ్స్ పాజిటివ్ ఉందని తెలియడంతో ఆ యువతి అతడితో పెళ్లికి నిరాకరించింది. తన ప్రాణాలను పణంగాపెట్టి పెళ్లి చేసుకోలేనని స్పష్టం చేసింది. తన వ్యాధి గురించి తెలిసి పెళ్లికి నో చెప్పిందనే కోపంతో మనోహర్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. 'నేను ఎలాగూ చనిపోతాను.. నువ్వు కూడా నాతోనే రావాలి' అనే వికృత ఆలోచనతో, తన రక్తాన్ని లేదా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఆ యువతి శరీరంలోకి ఎక్కించాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘట్‌కేసర్ పోలీసులు వెంటనే స్పందించారు. మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ రక్తాన్ని అతను ఎక్కడి నుంచి సేకరించాడు? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. బాధితురాలిని వెంటనే ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేమ పేరుతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు ప్రయోగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు.

# ఎల్‌బీ నగర్ -హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్

**కేంద్రం అనుమతి రాగానే శంకుస్థాపన**
**మంత్రి కోమటిరెడ్డి**



**హయత్ నగర్, మార్చి 14 (జర్నలిస్ట్ వార్త):**
నాగ్‌పూర్ (మహారాష్ట్ర) తరహాలో హైదరాబాద్‌లో ఎల్‌బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు రూ.950 కోట్లతో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించగానే ముఖ్యమంత్రితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. శనివారం హయత్ నగర్‌లోని ఓల్డ్ నేషనల్ హైవే సాయిబాబా దేవాలయం నుంచి జీ స్కూల్ వరకు రూ.10 కోట్లతో చేపడుతున్న నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ కోసం రాష్ట్ర వాటాగా రూ.200 కోట్లు చెల్లిస్తామని చెప్పారు. దాని నిర్మాణంతో హైదరాబాద్ ఈస్ట్ రూపురేఖలు మారిపోతాయన్నారు. హయత్‌నగర్, తారామతిపేట్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇంజాపూర్, కొహెడ పండ్ల మార్కెట్ ప్రాంతాల్లో అన్ని రోడ్లను నాలుగు లేన్లుగా మారుస్తామని తెలిపారు. రూ.10 వేల కోట్లతో హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మూసీ నది సుందరీకరణను చేపట్టి తీరుతామన్నారు. ఈ ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోయేవారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో బస్సు చార్జీలకు డబ్బులు లేని వ్యక్తులు అవినీతికి పాల్పడి వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ నిధులన్నీ ఆంధ్రాకు తరలించి వారి పట్టణాలను అభివృద్ధి చేసుకున్నారన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పట్టువదలకుండా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ సాధించారన్నారు. రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులకు టీడీఆర్ ఇప్పించాలని మంత్రిని కోరారు.

## 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు



పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

### పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




## నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా : విజయ్ సేతుపతి

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు.నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.

నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.




## 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ..



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్ లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ సింగిల్ ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్మూత్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్ కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది.





## రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

### ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

## దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

### అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

### రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

